క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ శ్రేణులందరికీ కృతజ్ఞతలు


పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే

గణపవరం: ఈనెల 25వతేదీ గురువారం నిర్వహించిన తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కృతజ్ఞతలు తెలిపారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా గణపవరం నుంచి ఉంగుటూరు వరకూ 30 కిలోమీటర్ల మేర ప్రదర్శనగా తన వెంట తరలివచ్చి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు ఆయన పార్టీ ముఖ్యనేతలు మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, తితిదే సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నౌడు వెంకటరమణ, కవ్వురు శ్రీనివాస్, మాలమహానాడు జాతీయాధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, నాలుగు మండలాల పార్టీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛందంగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. పోలింగ్ తేదీ వరకూ ఇదే స్ఫూర్తితో పనిచేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

నిబంధనలు బేఖాతర్


రామశింగవరంలో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి కూలీల పని ఆపి ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని

పెదవేగి : ఎన్నికల నిబంధనలు బేఖాతర్ చేస్తూ ఇష్టారాజ్యంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం పలు విమర్శలకు తావిస్తోంది. పెదవేగి మండలం రామశింగవరంలో శుక్రవారం టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఉపాధి కూలీల పని ప్రాంతానికి వెళ్లిన ప్రభాకర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి వ్యతిరేకంగా కూలీల పనిని ఆపినట్లు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో వెంటనే స్పందించిన అధికారుల బృందం పని ప్రాంతం నుంచి టీడీపీ శ్రేణులను, ఆ పార్టీ కార్యకర్తలను పంపించివేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని, ఉపాధి కూలీల పని ప్రదేశానికి వెళ్లి వారి పనికి ఆటంకం కలిగించేలా ఎవ్వరూ ప్రవర్తించకూడదని, ఇది ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకమని అధికారులు తెలియజేశారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం


గణపవరంలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలకు దూరంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చునని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, పి.కిరణ్మయి అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని, ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతినబూనాలని కోరుతూ గణపవరం పీహెచ్‌సీ సిబ్బంది పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల నిర్మూలతో అనేక అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు, ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్, ఆరోగ్య సహాయకుడు యోహాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరు నియోజకవర్గంలో 2,06,437 మంది ఓటర్లు

- 2019 కంటే 6,400 ఓటర్లు అదనం

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో 2019లో ఎన్నికల సమయానికి 2,00,033 మంది ఓటర్లు ఉండగా, 2024 ఎన్నికలకు ప్రస్తుతం 2,06,437 మంది ఓటర్లు ఉన్నారు. ప్రసుత్తం 6,400 ఓటర్లు పెరిగారు. 2019లో మహిళా ఓటర్లు 1,00,861 మంది, పురుష ఓటర్లు 99,163 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. 1,73,755 ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుతం మహిళా ఓటర్లు 1,04,886 మంది , పురుష ఓటర్లు 1,01,545 మంది ఇతరులు ఆరుగురు ఉన్నారు. గతంలో 221 పోలింగు కేంద్రాలుండగా ప్రస్తుతం 214 పోలింగు కేంద్రాలున్నాయి. గతంలో 1,200 ఓటర్లకు ఒక్కో బూత్ కేటాయించగా, ప్రస్తుతం 1,500లోపు ఓటర్లకు ఒక్కో బూత్ కేటాయించారు.

డీఈఎల్ఈడీ పరీక్షలకు 112 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): శుక్రవారం నిర్వహించిన డీఈఎల్ఈడీ మూడో సెమిస్టర్ పరీక్షకు 63 మందికి 60, ఒకటో సెమిస్టర్ పరీక్షకు 54 మందికి 52 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదుగురు గైర్హాజరయ్యారని, ఈ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు.

జగనన్న కాలనీ.. పల్లెకు నూతన శోభ




జగనన్న కాలనీలో నిర్మించిన గృహాలు

- సొంతింటి కల సాకారం
- పేదల జీవితాల్లో వెలుగు
- ఊళ్లను తలపిస్తున్న కాలనీలు


దెందులూరులో జగనన్న కాలనీ

దెందులూరు: ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పాటుతో పేదల జీవితాల్లో నూతన వెలుగు నింపింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కుటుంబంలో రెండు, మూడు కుటుంబాలు అసౌకర్యంగా జీవనం. అద్దె ఇళ్లల్లో గడిపిన వైనం. జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో పేద, బడుగు, బలహీన వర్గాల వారు సొంతగూడు లేక పడుతున్న ఇబ్బందులు చూశారు.. వారి కష్టాలు విన్నారు. ఆనాడే అక్క చెల్లెమ్మలందరికీ వారి పేరున ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణానికి రుణం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే దివంగత వైఎస్సార్ తనయుడుగా ఒక అడుగు ముందుకు వేసి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. అంతటితో ఆగకుండా ఇళ్ల స్థలాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ రూ.2 లక్షలు ఇంటి రుణాన్ని మంజూరు చేశారు. అంతే వేగంగా ప్రతి గ్రామంలో కొత్త జగనన్న కాలనీలు రూపుదిద్దుకున్నాయి. అద్దె ఇళ్లకు, ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాల జీవనానికి స్వస్తి చెప్పారు. రెండు గదులు, వరండా, కిచెన్, బాత్‌రూం, శ్లాబ్, ఇంటి స్థలంలోనే ప్రహరీతో నిర్మాణాలు చూస్తుంటే విమర్శించిన ప్రతిపక్షాలకు చెంప చెళ్లుమనిపించేలా జగనన్న ఇళ్లు, కాలనీలు అద్భుతంగా, సుందరంగా, చూడ ముచ్చటగా నిర్మితమయ్యాయి. ప్రతి గ్రామంలో జగనన్న కాలనీ ఒక కొత్త గ్రామంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పక్కా రోడ్ల నిర్మాణం, తాగునీరు, వీధి లైట్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసింది.

ఇళ్ల నిర్మాణం

మండలం	మంజూరు	పూర్తయినవి	లేఅవుట్లు
దెందులూరు	3,283	1812	41
ఏలూరు రూరల్	2,742	757	24
పెదపాడు	3,863	1,250	49
పెదవేగి	5,684	2,744	64


కొవ్వలిలో ఇంటి పట్టా ఇస్తున్న అప్పటి మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి (ఫైల్)

పట్టాలు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకున్న టీడీపీ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే మహాయజ్ఞంలా అర్హులందరికీ ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని టీడీపీ దుష్ట బుద్ధితో కోర్టులకు వెళ్లి దెందులూరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకుంది. టీడీపీ ఆ ప్రయత్నం చేయకపోతే దెందులూరు నియోజకవర్గంలో ఇంకా మరికొంత మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు సమకూరేవి.

దెందులూరు నియోజకవర్గంలో గృహనిర్మాణాలు

మండలం	పట్టాలు
దెందులూరు	1,960
పెదపాడు	2,998
ఏలూరు రూరల్	2,582
పెదవేగి	4,356

నియోజకవర్గంలో ఎంజాయిమెంట్ సర్టిఫికెట్

మండలం	ఎంజాయింట్‌మెంట్ సర్టిఫికెట్
దెందులూరు	3,521
పెదపాడు	276
ఏలూరు రూరల్	363
పెదవేగి	3,859

చాలా సంతోషంగా ఉంది


నాకు వివాహం అయిన దగ్గర నుంచి అద్దె ఇంట్లోనే ఉన్నాను. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నాకు ఇంటి స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రుణం మంజూరు చేశారు. చాలా సంతోషంగా ఉంది.

– గొల్ల దివ్యభారతి, లబ్ధిదారురాలు, కొవ్వలి

సీఎం జగన్ మహిళా పక్షపాతి


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి. ఇళ్ల స్థలాలు, ఇంటి రుణాలు, మహిళల పేరున ఇవ్వటం చాలా సంతోషంగా ఉంది. మహిళలను గౌరవించే గొప్ప నాయకులు దివంగత నేత వైఎస్సార్, ఆయన తనయుడు జగన్. ఈ ఇద్దరూ ప్రజల కోసమే పుట్టారు.

– కట్టా భ్రమరాంబ, లబ్ధిదారురాలు, దెందులూరు

సొంతిల్లు నిర్మించుకున్నాం


ఎన్నో ఏళ్లుగా ఎదురు చూశాం. సొంతిల్లు ఉండాలని మా కుటుంబమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూశాం. నాతో పాటు ఎంతో మంది పేదలకు సొంత ఇల్లు నిర్మించుకున్నాం. ముఖ్యమంత్రి జగనన్న ఆడపడుచుల పాలిట దేవుడు. ఇంటి స్థలం, ఇంటి రుణం ఇచ్చి మా కుటుంబంలో సభ్యులయ్యారు.

– బొబ్బిలి విక్టోరియమ్మ, లబ్ధిదారురాలు, శౌరిపురం, పెదపాడు మండలం

15 మంది అభ్యర్థుల నామినేషన్లకు అర్హత

- 3 నామినేషన్ల తిరస్కరణ
- రిటర్నింగ్ అధికారి లావణ్య వేణి

దెందులూరు: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలించినట్టు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ బి.లావణ్యవేణి అన్నారు. శుక్రవారం వాటిలో 15 మంది అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు అర్హత పొందగా మరో 3 నామినేషన్లు తిరస్కరించినట్టు తెలిపారు.

అర్హత పొందిన నామినేషన్ల వివరాలు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి, టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, బహుజన సమాజ్ పార్టీ నేతల రమేష్ బాబు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి చిలుకూరి ప్రభాకరరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ఆముదాలపల్లి ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులు మళ్లపూడి అశోక్‌కుమార్ చౌదరి, అలగ రవికుమార్, కొనకళ్ళ శ్రీనివాసరావు, చెరుకూరి శ్రీరామ్‌కుమార్, పెరిశెట్టి శివనాగరామ ప్రసాద్, నూతి నాగరాజు, నూతి రవీంద్రగౌడ్, పచ్చిగోళ్ళ జాన్ ధర్మరాజు, పల్లి రమేష్.


బి.లావణ్యవేణి, రిటర్నింగ్ అధికారి

29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు

నామినేషన్ ఉపసంహరించుకునేవారు ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు రిటర్నింగ్ అధికారికి అందజేయాలని ఆర్వో తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షలు మించి ఎన్నికల నిమిత్తం ఖర్చు చేయరాదని, అభ్యర్థులు ఎన్నికల నిమిత్తంగా ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే జమ, ఖర్చులు చేయాలన్నారు. ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఒక వ్యక్తికి రూ.10 వేలు మాత్రమే నగదు రూపంలో, అంతకుమించితే చెక్కు రూపంలో అందించాలని పేర్కొన్నారు.

15 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

ఉంగుటూరు: ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 16మంది అభ్యర్థుల నుంచి 24 నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం స్క్రూటినీలో ఒక అభ్యర్థికి చెందిన రెండు నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్వో ఖాజావలి శుక్రవారం వెల్లడించారు. 15 మంది అభ్యర్థుల నామినేషన్లు తుది ఆమోదం పొందాయని ఖాజావలి తెలిపారు. నామినేషన్లు విత్ డ్రాకు 29వ తేదీ వరకు గడువు ఉందని ఆయన తెలిపారు.

పేదల అభ్యున్నతికి సీఎం జగన్ విశేష కృషి


అమ్మపాలెంలో మళ్ళీ జగన్ సీఎం కావాలని నినదిస్తున్న రవిప్రకాష్, మహిళలు

పెదవేగి : ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరలా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం అమ్మపాలెంలో దళిత సేన మహిళా చైతన్య సేన కార్యకర్తల సమావేశం దెందులూరు నియోజకవర్గ దళిత సేన మహిళ అధ్యక్షురాలు రేమల్లె స్వర్ణకమల, ఉపాధ్యక్షురాలు పరిమి దేవమాత అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మరో సారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రవి ప్రకాష్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కు వినియోగంపై ప్రచారం


పెదవేగి మండలంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

పెదవేగి : ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతాయుతంగా ఎన్నికల్లో ఓటు వేయాలని కళాజాత బృందం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. శుక్రవారం పెదవేగి మండలం దుగ్గిరాల, పినకడిమి, అంకన్నగూడెం, బి శింగవరం గ్రామాల్లో ప్రజలకు, ఉపాధి కూలీలలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికల అప్పుడు తప్పనిసరిగా మన ఓటుని వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వజ్రాయుధం లాంటి ఓటు హక్కును బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. భారతీయ ఎన్నికల సంఘం ఓటు వేసే ఓటర్ల సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950 ఏర్పాటు చేసిందని వివరించారు. ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. బాధ్యతాయుతంగా ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.

పథకాల కరపత్రం విడుదల


సమావేశంలో సంక్షేమ పథకాల కరపత్రం విడుదల చేసిన రవిప్రకాష్

ఏలూరు (టూటౌన్): సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ కోరారు. స్థానిక సాయినగర్‌లో దళితసేన, మహిళా చైతన్యసేన కార్యకర్తల సమావేశం శుక్రవారం సాయంత్రం ఏలూరు నగర మహిళా చైతన్య సేన అధ్యక్షురాలు సువార్త అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రవిప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగన్‌ను సీఎంగా, ఆళ్ల నానిని ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో మహిళా చైతన్యసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతాళ జయసుధ, ఏలూరు నగర ఉపాధ్యక్షురాలు పూర్ణిమ, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం

పెదపాడు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మండలంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు తెలిపారు. మండలంలోని సత్యవోలు, ఎస్‌కొత్తపల్లి, కడిమికుంట, కొణికి, వడ్డిగూడెం, ఆర్‌పీ పాలెం, నాయుడుగూడెం, ఖాజీగూడెం, గుడిపాడు, వడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారం అబ్బయ్యచౌదరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రసాదరావు తెలిపారు.

నేడు రాచూరులో వాసుబాబు ప్రచారం

ఉంగుటూరు: రాచూరులో శనివారం ఉదయం 8 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ఎమ్మెల్యే వాసుబాబు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో గత ఐదేళ్లలో పూర్తి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థిస్తారని తెలిపారు. మన ఊరికి మన వాసన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతనిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని మంగరావు కోరారు.

వ్యాయామ కళాశాలకు విద్యార్థుల వితరణ

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల 2023–25 బ్యాచ్ విద్యార్థులు 70 మంది సుమారు రూ. 70 వేలతో కళాశాలకు షామియానా, కుర్చీలు, స్టేజ్ కొనుగోలు చేసి కళాశాలకు బహూకరించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తాని యేల్ అన్నారు. శుక్రవారం కళాశాలలో రూ. 70 వేలతో టెంట్, ఇతర సామగ్రి కొనుగోలు చేసి బహూకరించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే కార్యక్రమాలకు షామియానా అద్దె ప్రాతిపదికన బయటి నుంచి ప్రతి సారీ తీసుకోవాల్సి వచ్చేదని తెలిపారు. ఆగస్టు 15, రిపబ్లిక్ డే ప్రదర్శనలకు, ఇతర రాష్ట్రాలకు పోటీలకు వెళ్లినప్పుడు వచ్చిన నగదుతో షామియానాను విద్యార్థులు కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


గుండుగొలను శివారును కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణ పూజలు చేస్తున్న పూజారులు

భీమడోలు: గుండుగొలను శివారు విజయ కనకదుర్గమ్మ నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు ఈనెల 22న ఆలయంలో విశేష పూజలు నిర్వహించి ప్రారంభించారు.అనంతరం ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. గ్రామ పూజారి లంకా శివకుమార్ పర్యవేక్షణలో అజయ్‌కుమార్ శాస్త్రోక్తంగా యాగం, హోమ పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం గొర్రెల శ్రీనివాసరావు, మురపాక శ్రీను, చిన్ని, అప్పలరాయుడు, సతీష్, సునీల్, అప్పారావు పాల్గొన్నారు.

పశుగ్రాసానికి కొరత

యంత్రాలతో మాసూళ్ల ప్రభావం


కొప్పాకలో యంత్రంతో వరి కోత

పెదవేగి : వరి మాసూళ్లలో యంత్రాల వినియోగం బాగా పెరిగింది. మాసూళ్లను కూలీలతో చేయిస్తే అవుతున్న ఖర్చుకు, యంత్రాల వినియోగంతో అయ్యే ఖర్చుతో పోల్చితే భారీ వ్యత్యాసం ఉండటంతో రైతులు యంత్రాల వైపే మొగ్గు చూపుతున్నారు. యంత్రాలతో వరి కోతలు పశుగ్రాసానికి ముప్పుగా మారింది. యంత్రాలతో వరి కోస్తే ఆ గడ్డిని పశుగ్రాసంగా పనికిరావడం లేదు. దీంతో వేసవిలో పశుగ్రాసానికి తీవ్ర కొరత ఏర్పడే పరిస్థితులు తలెత్తాయి.

యంత్రాల వినియోగంతో సొమ్ము ఆదా

ఎన్నడూ లేనివిధంగా ఈ దాళ్వాలో మాసూళ్లు 50 శాతం పైగా రైతులు వరికోత యంత్రాలను ఆశ్రయించారు. పంటలను త్వరగా ఇంటికి చేర్చుకునేందుకు కూడా వీలుండటంతో యంత్రాలవైపే మొగ్గుతున్నామని రైతులు చెబుతున్నారు. వరి దుబ్బలను సగానికి పైగా వదిలివేసి యంత్రాలు కోస్తాయి. దీంతో యంత్రాలతో మాసూళ్లు చేస్తే వచ్చే ఎండుగడ్డి పరిమాణం బాగా తగ్గుతోంది. దీనికి తోడు యంత్రంతో ధాన్యం నూర్చడం వల్ల గడ్డి పూర్తిగా నలిగి మట్టితో కలిపి బయటకు వస్తుంది. ఇది పశువులు తినడానికి పనికిరావటం లేదు. పశుగ్రాసం కొరతను రైతులు అధిగమించేందుకు రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తున్నామని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఎండుగడ్డి అయితే నిల్వ చేసుకుని వాడవచ్చని, పచ్చిరొట్ట తాత్కాలికంగా ఉపయోగపడుతుందని పశుపోషకులు వాపోతున్నారు. మండలంలో గేదెలు, ఆవులు మొత్తం 44,523 ఉన్నాయి. రైతులు ఉన్న గడ్డిని సేకరించి చిన్న ముక్కలుగా చేసి శుభ్రపరచి పశువులకు వేస్తున్నారు.

వేసవిలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి


ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందిస్తున్న జిల్లా అధికారి గోవిందరావు, ఆరోగ్య సిబ్బంది

భీమడోలు: వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అశ్రద్ధ చేస్తే వడదెబ్బ బారిన పడే ప్రమాదముందని జిల్లా సహాయ మలేరియా అధికారి జే.గోవిందరావు అన్నారు. పూళ్ల పీహెచ్‌సీ పరిధిలో పూళ్లలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి కూలీలు, ప్రజలకు వడదెబ్బ వల్ల అనర్థాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వీధుల్లో ర్యాలీ, ప్రదర్శన చేసారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో కిషోర్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్.ప్రవీల, యు.ప్రవీల, అరుణదేవి, ఆశా కార్యకర్తలు అనిత, రాధాదేవి పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి


మేడే కరపత్రం విడుదల చేసిన నాయకులు

ఏలూరు (టూటౌన్): 138వ మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వీవీనగర్ ఏరియా మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మేడే కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోదీ పాసిస్టు దోరణులకు, మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా మేడే జెండా ఎగురవేయాలని, సమావేశాలు, సభలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని కోరారు. ఘడసాల రమణ, మంగరాజు రాము, పల్లి గంగరాజు, మీసాల రమణ, కోరాడ అప్పారావు, గుంజ వెంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గడపగడపలోనూ సంక్షేమం


ఏలూరు అభివృద్ధిపై చిత్రపటాన్ని ఎమ్మెల్యే నానికి బహూకరిస్తున్న పార్టీ నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో సుమారు రూ.447 కోట్ల పథకాల లబ్ధి ప్రజల ఖాతాల్లో జమైందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 37, 38 డివిజన్లల్లో శుక్రవారం రాత్రి ఆయన కార్పొరేటర్లు తోట హేమమాధురి, తోలేటి వెంకట అన్నపూర్ణ ఆధ్వర్యంలో సుబ్బమ్మదేవి స్కూల్ ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, మరోసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఏలూరు జిల్లాలో 7 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానాలను కైవశం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఇడా చైర్మన్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కొంపెల్ల తాయారు, పార్టీ నాయకులు తోట అప్పారావు, తోట శివ, రత్నకుమార్, బాబీ, సారిక దుర్గ, బొండాడ దుర్గారావు, చలువాది పవన్, ఎం రమాదేవి, కె.వెంకటలక్ష్మి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎస్‌వీ శివరావు ఉన్నారు.